విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 09, సెప్టెంబర్ 2025

కొరత లేకుండా యూరియా పంపిణీ

విశాలాంధ్ర-పాణ్యం : పాణ్యం మండల వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా ప్రశాంతంగా రైతులకు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జయప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా పంపిణీ చేస్తుందని,ప్రతి రైతు యూరియాను ఆయా గ్రామాల సచివాలయ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో తీసుకోవాలని పిలుపునిచ్చారు.నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు ఎలాంటి అవకతవకలు, అవినీతికి తావు లేకుండా మండల వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ పర్యవేక్షణలో సోమవారం మండల పరిధిలోని కొనిదేడు, ఆలమూరు,ఎస్ కొత్తూరు,నెరవాడ కందికాయ పల్లె గ్రామాలలో యూరియాను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మండలానికి బుధవారం, గురువారం రోజులలో యూరియా వస్తుందని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనన్నారు.

ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో మైనార్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, మోసం చేశారని, ఇప్పటికైనా ఇమాం, మౌజన్లకు గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం వైఎస్సార్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఉదయానంద రెసిడెన్సీ నుండి ముస్లిం మైనార్టీ నాయకులు, ఇమాం, మౌజన్లతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మైనార్టీ నాయకులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 11నెలల నుండి ఇమాం మౌజన్లకు గౌరవ వేతనం చెల్లించలేదని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని, మైనార్టీలను మోసం చేశారని పేర్కొన్నారు. మసీదుల నిర్వహణకు నెలకు 5వేలు, ఖబరస్తాన్, ఈద్గాలకు స్థలం కేటాయించలేదని అలాగే 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదన్నారు. గుంటూరులో వక్ఫ్ బోర్డుకు చెందిన 219 ఎకరాల స్థలం కాజేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. మైనార్టీలు కూటమి ప్రభుత్వ విధానాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇమాం మౌజన్లకు గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మైనారిటీ సలహాదారుడు హబీబుల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రసూల్ ఆజాద్, గన్ని కరీం, వైసీపీ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ హుస్సేన్, వైసిపి స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఎస్.కె యూనిస్ బాషా, వైసిపి స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ అంజత్ అలీ, కౌన్సిలర్స్ కలాం భాష, ఆరిఫ్ నాయక్, చింపింగ్ బాష, కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, సోహెల్ రానా, మౌలానాలు, మౌజానాలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

దళారులపై చర్యలు తీసుకోవాలి : రామాంజనేయులు

విశాలాంధ్ర -డోన్ : డోన్ మండలంలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు అన్నారు. సోమవారం డోన్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నాగమ్మకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె.రామాంజనేయులు, మోట రాముడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను సృష్టించి రైతులకు అన్యాయం చేస్తున్న దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఎంతో కష్టపడి పంటలు పండిస్తున్నారని సరైన సమయంలో ఎరువులు వేయకపోవడం వల్ల పంట నష్టం జరిగి దిక్కుతోచని పరిస్థితికి గురవుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు రైతుల పక్షాన ఉండాల తప్ప దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తే వ్యవసాయ శాఖ కార్యాలయాలు ఉద్యమ నిలయాలుగా మారుతాయని వారు హెచ్చరించారు. ప్రభుత్వం ఎప్పటికైనా దళారులను అరికట్టి ప్రభుత్వమే రైతులకు నేరుగా యూరియా సరఫరా చేయాలని కోరారు. భవిష్యత్తులో ఎరువుల కొరత రాకుండా ఉండాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఎంతైనా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డోన్ పట్టణ సహాయ కార్యదర్శులు ఎస్.కె రామమోహన్, ఎం పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు ఎస్.పులి శేఖర్,నాయకులు నాగరాజు, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు రజాక్, మౌళి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు..

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణం శివారులోని చాగలమర్రి చెంచుకాలనీలో వైద్య శిబిరం సోమవారం ఏర్పాటు చేసారు. ఈ నెల 8న విశాలాంధ్రలో ప్రచురితమైన "చెంచుకాలనీలో విషజ్వరాలు "కథనానికి స్పందించిన ఆళ్ళగడ్డ సబ్‌యూనిట్ మలేరియా అధికారి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్నిఏర్పాటు చేసారు. ఈ సందర్బంగ వైద్యులు అంజలి చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యనిర్వహణా అధికారి తారకేశ్వరి,వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మురికి కాలువలు శుభ్రపరచి,బ్లీచింగ్ పౌడర్ చల్లి అబెట్‌ను పిచికారి చేయించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాచి వడబోసిన నీరు త్రాగాలని చెంచులకు సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రమణమ్మ,హెచ్ఈ విజయభారతి, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ మనోహర్,ఏఎన్ఎం గార్లెట్,అంగన్‌వాడీ కార్యకర్త సుజాత,పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా పోస్ట్‌లకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నియోజకవర్గ పరిధిలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌కు సంబంధించి నందికొట్కూర్-6 (బీసీ-సీ), మల్యాల -3 (బిసి- ఏ), సున్నంపల్లి(ఈ డబ్ల్యూ ఎస్), మాసపేట (ఓసి) ,పాతకోట-4 (ఓసి), లక్ష్మాపురం -1 (బిసి-డి), గువ్వలకుంట్ల -2(గ్రూప్-2) ఖాళీగా అంగన్వాడీ ఆయాల-7 పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులకు ఈనెల 10వ తేదీన మౌఖిక ఇంటర్వ్యూలు జరుగుతాయని నందికొట్కూరు సిడిపిఓ బి.ఎ.మంగావళి తెలిపారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినీలు ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటలకు జరిగే మౌఖిక ఇంటర్వ్యూలకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. అంగన్వాడీ ఆయా పోస్టుకు జతపరచినటువంటి అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలు పదవ తరగతి, కులము, స్థానికత, ఆధార్, రేషన్ కార్డ్, వికలాంగులైనచో డిజెబిలిటీ సర్టిఫికెట్లు తీసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలియజేశారు.

ఎన్నిక పట్ల హర్షం..

విశాలాంధ్ర-డోన్ : విజయవాడలో జరిగిన ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మోట రాముడు ఎన్నిక పట్ల సోమవారం హర్షం వ్యక్తం చేశారు. సీపీఐ డోన్ పట్టణ సహాయ కార్యదర్శులు ఎస్.కె రామమోహన్, ఎం.పుల్లయ్య, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్, అబ్బాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రణత్ యాదవ్, ఏపీ మహిళా సమాఖ్య నాయకురాళ్ళు లక్ష్మీదేవి, అమృతరెడ్డి, మాధవి,హసీనా,ఏపీ రైతు సంఘం నాయకుడు సుధాకర్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు విజయుడు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. మోట రాముడు గిరిజనుల అభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించిన ఘనత ఆయనకు ఉందన్నారు. గిరిజనుల ముద్దుబిడ్డగా ఆ జాతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.

మాజీ ఎమ్మెల్యేను కలసిన మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ ఖలీల్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నంద్యాల పట్టణ టీడీపీ అధ్యక్షులు మనియర్ ఖలీల్ అహ్మద్ నియమించబడిన సందర్భంగా సోమవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు సముచిత స్థానం, గౌరవం, గుర్తింపు తప్పకుండా లభిస్తాయని, అందుకు మనియర్ ఖలీల్ అహ్మద్ నియామకమే నిదర్శనమన్నారు. ఆయనకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి లభించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబు వలి, టీడీపీ నాయకులు ఎన్.ఎస్. అబ్దుల్ వారిస్, నంద్యాల ఐటీడీపీ అధ్యక్షులు షేక్ బాబా ఫక్రుద్దీన్, మున్నా భాయ్, మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లె : బనగానపల్లె పట్టణం భాను ముక్కలకు సంబంధించిన రైతులకు సోమవారం అగ్రికల్చర్ కార్యలయంలో నందు పట్టణ ఉప సర్పంచ్ బురానుద్దీన్, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, వివి ఏ అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు. అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై దుగ్గిరెడ్డి, కల్పన ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

రైతులందరికీ సరిపడా యూరియా అందించాలి

- ఎరువుల కృత్రిమ కొరతను అరికట్టాలి
- సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు
- కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఎరువుల దుకాణాలను సీజ్ చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలి
- రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లావ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని సిపిఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నంద్యాల జిల్లా కేంద్రం మార్కెట్ యార్డ్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ ప్రారంభించి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఎం నాయ కులు రామచంద్రుడు, రైతు సంఘం నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఏ భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి నంద్యాల పట్టణ కార్యదర్శ కె.ప్రసాదు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా సమ స్యను ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉందని, మంచి ప్రభుత్వం, సుపరిపాలన అందిస్తున్నామని టీవీలలో, పేపర్లలో జనాలను మభ్యపెట్టి ప్రభుత్వ పెద్దలు పబ్బం గడుపుకుంటున్నారని, నిజంగా కొరత అనేది లేకపోతే పోలీసులను పెట్టి రైతులకు యూరియా పంచాల్సిన దుస్థితి ఎందుకు వచ్చిందని, యూరియా కొరత ఉందని వ్యవసాయ అధికారులకు తెలి యదా, సమస్యలు పరిష్కరించాల్సిన వ్యవసాయ అధికా రులు మా చేతుల్లో ఏం లేదని చేతులెత్తేయడం లేదా జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుసేవ కేంద్రాల దగ్గర, ఎరువుల దుకాణాల దగ్గర రైతులు పడే బాధలను కళ్లారా గమనించండని. వారు పేర్కొన్నారు. సకాలంలో ఎరువులు అందించకుండా కాలయాపన చేసి సీజన్ అయి పోయిన తర్వాత ఎరువులు అందుబాటులో ఉంచి రైతుల కు ఏమి ఉపయోగమని, చేతులు కాలాక ఆకులు పట్టు కుని ఏం లాభం కాబట్టి ప్రభుత్వ పెద్దలు, అధికారులు వాస్తవాలు గమనించాలని హితవు పలికారు. ఎరువుల దుకాణాల్లో యూరియా బస్త రూ.400 నుంచి రూ.600 అమ్ముతున్న ఎరువుల దుకాణాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసి వారి లైసెన్సులు రద్దు చేయాలని, సకాలం లో రైతులకు ఎరువులు అందించి రైతుల ఇబ్బందులు తీర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆత్మకూరు టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా రైతులకు యూరియా అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ ఆత్మకూరు తాలూకా సమితి కార్యదర్శి ప్రతాప్ అన్నారు. సోమవారం యూరియా మాఫియాను అరికట్టి సకాలంలో రైతులకు యూరియాను అందించాలని పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి డిప్యూటీ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చాంద్ బాషా, చాంద్ బాషా (లల్లు), షబ్బీర్, సయ్యద్, సోఫిసా వలి, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ సరిపడే యూరియాను ప్రభుత్వం అందించాలని సీపీఐ మండల కార్యదర్శి ఏ.శివయ్య పేర్కొన్నారు. సోమవారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సిపిఐ నాయకులు రైతు సంఘం నాయకులు, రైతులు కలిసి తాహసిల్దార్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీపీఐ మండల కార్యదర్శి ఏ శివయ్య, రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు శివ బాలకృష్ణ, మండల సమితి సభ్యులు శివ నాగయ్య, ఖాదర్, సుబ్రహ్మణ్యం రైతులు పాల్గొన్నారు.

ప్యాపిలి : రైతులకు ప్రభుత్వం తక్షణమే యూరియా సమస్యను పరిష్కరించాలని సోమవారం సిపిఐ మండల కార్యదర్శి గార్లదిన్నె మహేష్, పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్ వీరి ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు కల్చట్ల రామచంద్రుడు హమాలీల సంఘం శీను నాగన్న, రాము,ఆటో యూనియన్ నాయకులు రామన్న, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

అవుకు : మండలంలోని రైతులందరికీ సరిపడా యూరియాను ప్రభుత్వమే అందివ్వాలి అని సిపిఐ అవుకు కార్యదర్శి నాగాంజనేయులు అన్నారు. సోమవారం మండలంలో యూరియా కొరతపై రైతులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో నాగాంజనేయులు అధ్యక్షతన ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ మల్లికార్జునరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. వెంకటరమణ, సుబ్బరాయుడు, సునీల్, అందే రమేష్, రజాక్ భాష , రైతుల పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని కిషన్ సింగ్ వీధి 3వ వార్డు వైఎస్ఆర్ సీపీ నాయకులు సద్దాం వివాహానికి అనివార్య కారణాల వల్ల వివాహనికి రానందున సోమవారం వారి స్వగృహానికి విచ్చేసి దంపతులను శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి ఆశీర్వదించారు. 1వ వార్డు కలిముల్ల కుమారుడు బాషాపై పోలీసుల దాడిలో గాయ పడిన విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి వారి స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. పట్టణం 3వ వార్డు లోని మాజీ కో ఆప్షన్ మెంబర్ జాకీర్ తల్లి, భార్య ఇటీవల స్వర్గస్తులయ్యారు. 3వ వార్డులోని అబ్దుల్లా అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర - రుద్రవరం : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికై ఈనెల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ,మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అవార్డు అందుకున్న ఉత్తమ ఉపాధ్యాయుడు సుదర్శన్‌కు సోమవారం ఘన సన్మానం లభించింది. సోమవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలి నుండి ఉన్నత పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన సభలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పూలమాలలతో, బొకేలు అందించి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడమే కాకుండా క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పి స్థానిక ప్రజల చేత మన్ననలు పొందిన ఉత్తమ ఉపాధ్యాయుడు సుదర్శన్‌ను ప్రభుత్వం గుర్తించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా సంఘంలో కీర్తి గడించేందుకు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరరాఘవయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : హత్యాయత్నం కేసులో నిందితుడికి ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శైలజ ఐదు సంవత్సరాల జైలు శిక్షను విధించారు. నంద్యాల జిల్లా శిరివెళ్ల పోలీస్ స్టేషన్‌లో 2019లో కోటపాడు గ్రామానికి చెందిన రాగోపోగుల నారాయణపై హత్యాయత్నం కేసు నమోదైంది. శిరివెళ్ళ మండలం కోటపాడు గ్రామానికి చెందిన జంబుల నడిపి ఓబులేసుపై నారాయణ కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. అయితే ఈ కేసు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ కోర్టులో విచారణ అనంతరం వాదనలు జరిగాయి. సోమవారం ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ జడ్జీ ఎస్.శైలజ నిందితుడికి 5సంవత్సరాలు జైలు శిక్ష, 3సెక్షన్స్‌లకు కలిపి రూ.12 వేలు జరిమానా విధించారు. అయితే ఈ కేసును ప్రాసిక్యూషన్ తరపున ఆళ్లగడ్డ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తిని శివ ప్రసాదరావు వాదనలు వినిపించారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

విశాలాంధ్ర - మిడుతూరు: విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని,. పవిత్రమైనదని టీడీపీ మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తము ఉపాధ్యాయులను దుశ్శాలువలతో, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పిల్లలకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా, విద్యార్థుల జీవితాలను అందంగా తీర్చిదిద్దే వాస్తుశిల్పులని కొనియాడారు. అనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఉమాదేవి, కేశవ వాణి, సువర్ణ, మహా బున్నీసా, మాధవరావు,శివ నాగరత్నమ్మ, నాగ విజయ, రామకృష్ణుడు, షకీరా భాను, కుమారి బాయ్, నసి మున్నీసా, నాగరాజులను పూలమాలలు వేసి దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య, ఎమ్ఈవోలు ఫైజున్నిసా భేగం, మల్లికార్జున నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి తిమ్మయ్య, సహకార సొసైటీ చైర్మన్ రెడ్డి వారి వెంకటేశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు వంగాల శివరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువును దైవంతో సమానంగా భావించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : విద్యార్థులు గురువును దైవంతో సమానంగా భావించాలని డిపాల్ హైస్కూల్ ఫాదర్ రాయ్, షిన్స్, అడ్మినిస్ట్రేటర్ శాంటోలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కరివేన గ్రామం నందు డి పాల్ హైస్కూల్ నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు గురువును దైవంతో సమానమని, చదువు వల్ల జాగ్రత్తలు బోధించడం జరిగింది. విద్యార్థులకు పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన వాళ్లకు బహుమతులు అందజేశారు. పిల్లలకు ఆటల పోటీలు,పాటలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు గురువు అంటే విద్యాబోధనను చదవడం వల్ల ఎంతో ప్రయోజకులు అవుతారని, ఎన్నో శిఖరాలు చేరుతారన్నారు. మీ కుటుంబ సభ్యులు ఇటువంటి కష్టాలు లేకుండా తపన ఉంటే ఈ శిఖరానికి ఎక్కారు వచ్చిన అవకాశాన్ని సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువు కొని ఉపాధ్యాయులుగా కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండలంలోని మాయలూరు జడ్‌పిహెచ్ పాఠశాలలో సోమవారం 140 మంది విద్యార్థిని విద్యార్థులకు హెచ్ ఎం.షరీఫ్ ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సొంత కర్చులతో పాఠశాలకు విద్యార్థులకు ఐడికార్డులు అందజేశారు. విద్యార్థులకు కార్డులు తప్పనిసరిగా అవసరం అని అయన అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విష జ్వరం బారినపడి పూజారి మృతి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయ మాజీ పూజారి అందలం రామప్రసాద్ (48) అనారోగ్యం బారిన పడి కర్నూల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు సమీప బంధువులు తెలిపారు. వారి వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన రాంప్రసాద్ ఎనిమిది రోజుల కిందట జ్వరం బారిన పడి స్థానికంగానే వైద్య చికిత్స తీసుకున్నాడు. రోజురోజుకు జ్వరం తీవ్రత పెరగడంతో నాలుగు రోజుల కిందట కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు రాంప్రసాద్‌ను తరలించారు. అక్కడి వైద్య పరీక్షల్లో బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో మల్టీ ఆర్గాన్స్ దెబ్బతిన్నట్లు బయటపడింది. కిడ్నీలు ఫెయిల్యూర్ కావడంతో పాటు కాలేయం కూడా దెబ్బతిన్నడంతో అక్కడ కోలుకోలేక రాంప్రసాద్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. విష జ్వరంతోనే బ్లడ్ ఇన్ఫెక్షన్ జరిగి మల్టీ ఆర్గాన్స్ దెబ్బతిన్నట్లు సమీప బంధువులు తెలిపారు. రాంప్రసాద్ మండల కేంద్రంలోని శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో పది సంవత్సరాలు అర్చకునిగా పనిచేయడంతో పాటు స్థానిక భజన మండలి సంఘంలో హార్మోనిస్టుగా, కళాకారుడుగా పనిచేయడంతో అందరికీ సుపరిచితులుగా ఉండేవారు. రాంప్రసాద్ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

పల్లెలో పరిశుభ్రత, పారిశుద్ధ్యమే లక్ష్యం

విశాలాంధ్ర- నందికొట్కూరు : పల్లెల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని నియోజవర్గం ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోనేటమ్మ పల్లె గ్రామంలో మ్యాజిక్ డ్రైనేజ్ ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ దామోదర్ రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ముందుగా ఆయనకు గ్రామంలో టిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె ప్రగతిని గత వైసీపీ పాతరేసిందని సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడంతో పంచాయతీలన్నీ సమస్యలతో కొట్టుమిట్టాడాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. టీడీపీ మండల కన్వీనర్ మాంద్ర సురేంద్ర నాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రసాయన రహిత ఉత్పత్తులను అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రజలకు రసాయన రహిత ఉత్పత్తులను అందించడమే ప్రకృతి వ్యవసాయ విధాన లక్షమని యూనిట్ల ఇన్‌చార్జ్‌లు కదిరిభాష, నిరంజన్‌లు తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సోమవారం ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు,ఆకుకూరల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. కమ్యూనికేషన్స్ యన్.ఎఫ్.ఐ అభిషేక్, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే సహించం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తే సహించే ప్రసక్తే లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సాబీర్ భాష హెచ్చరించారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మిగనూరు సర్కిల్ నందు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.షాబీర్ బాష ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించాలని, రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ప్రభుత్వం తీసుకున్న వైద్య కళాశాలల పీపీపీ విధాన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. పీపీపీ విధానం అమలు చేస్తే వందలాది మంది ప్రతిభగల, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఎంబీబీఎస్ విద్య దూరమౌతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తే అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి 14 మెడికల్ కళాశాలలకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రాజమహేంద్ర వరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, విజయనగరం జిల్లాల్లో గత విద్యా సంవత్సరంలో కళాశాలలను ప్రారంభించారన్నారు. జగన్ ప్రభుత్వం 107, 108 ఉత్తర్వుల్ని తీసుకువచ్చి నూతన మెడికల్ కళాశాలల్లో 50 శాతం ఎంబీబీఎస్ సీట్లను బీ, సీ కేటగిరీలుగా విభజించి బీ కేటగిరీ రూ.12 లక్షలకు, సీ కేటగిరి రూ.25 లక్షలకు విక్రయించడం వల్ల అనేకమంది పేద ప్రతిభా విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీపీపీ విధానం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అనాలోచిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి యు.దస్తగిరి పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల్లారా... ఆపండి, మీ డ్రామాలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రజలు వైసీపీని ఛీ కొట్టి, ఘోరంగా ఓడించి ఇంటికే పరిమితం చేసినా వారి కుట్రలు, హత్యారాజకీయాలు ఇంకా ఆపడం లేదనీ, గతంలో కోడికత్తి, గులకరాయి డ్రామాలతో మొదలు పెట్టిన వారి నాటకాలు ఇంకా కొనసాగిస్తూనే ఉన్నారనీ, ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, మల్లెల రాజశేఖర్, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ డి.విష్ణువర్ధనరెడ్డి కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, పార్టీ నాయకులు కేవీ సుబ్బారెడ్డిలు తెలిపారు. సోమవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ మోసపూరిత వాగ్దానాలు, వారు ప్రదర్శించిన నాటకాలు నమ్మి ప్రజలు ఒక్క అవకాశమిస్తే రాష్ట్రాన్ని అన్నివిధాలుగా నాశనం చేశారనీ, తిరిగి వారు అదే నాటకాలు కొనసాగించి తిరిగా అధికారంలోకి రావాలని చూశారనీ, వారి నాటకాలను ప్రజలు గ్రహించి కేవలం 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాటకాలు ఆపాలనీ సూచించారు. ప్రజలను మభ్య పెట్టే నాటకాలను కొనసాగిస్తే మిమ్ములను రోడ్లపై తిరుగకుండా కొట్టే రోజువస్తుందని హెచ్చరించారు. శుక్రవారం రోజు కోడుమూరు నియోజకవర్గం సి.బెల్లగల్ మండలం, పోలకల్ గ్రామంలో వైసీపీ చెందిన గుండ్లకొండ క్రిష్ణ, గుండ్లకొండ వెంకటనాయుడు మహాలయ పౌర్ణమిని పురస్కరించుకొని మద్యం సేవించగా గ్రామంలోని వైసీపీ నాయకుడు వారిచేత ఖాళీగా ఉన్న క్రిమిసంహారక మందు డబ్బాలో మద్యంపోయించి వారి చేత తాగించి ఉల్లిపంటకు గిట్టుబాటు ధరలేనందున ఆత్మహత్య చేసుకుంటున్నట్లు వారిచేతనే సెల్ఫీ విడియో తీయించారన్నారు. 108కు ఫోన్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేయించారని, తీరా వారిని ఆసుపత్రిలో చేర్పించగా వైద్యులు వారు క్రిమిసంహారక మందు సేవించలేదనీ, కేవలం మద్యం మాత్రమే సేవించారనీ ధృవికరించారన్నారు. ప్రభుత్వంకు చెడ్డపేరు తీసుకొని రావాలన్న కుట్రతో జిల్లా వైసీపీ నాయకులు వారిని రెచ్చగొడుతూ మాట్లాడుతున్నారన్నారు. ఇటీవల జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో జరిగిన పరాభవమే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పునరావృతం కానున్నదనీ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు బోయ సంజీవలక్ష్మి, బేత క్రిష్ణుడు, పి.హనుమంతరావు చౌదరి, పెరపోగు రాజు, షేక్షావల్లి పాల్గొన్నారు.

మండలంలో సమృద్ధిగా యూరియా

విశాలాంధ్ర-గూడూరు: మండలం వ్యాప్తంగా యూరియా సమృద్ధిగా లభిస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రైతు సేవ కేంద్రాలలో వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి రైతులతో సమావేశం నిర్వహించి ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ డీలర్ల దగ్గర 63.25 టన్నుల యూరియా అందుబాటులో ఉందని, రైతు సేవ కేంద్రాల్లో 4.275 టన్నుల యూరియా సమృద్ధిగా ఉందని గుర్తు చేశారు. రైతులు అవసరానికి మించి యూరియా వాడరాదని సూచించారు. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని, దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

అక్షరమే భవిష్యత్తు తరాలకు ఆయుధం

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: ప్రతి ఒక్కరు చదువుకుంటూనే భవిష్యత్తు తరాలకు బంగారుబాట వేసుకోవచ్చని మండల ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి అవసరమని, చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పూర్వకాలం చదువుకోవడానికి అనుకూల పరిస్థితులు లేకపోయినా మట్టిలో చదువు నేర్చుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చదువులకు కోట్ల రూపాయల హెచ్చించి, మంచి సౌకర్యాలు కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునందన, వయోజన శాఖ ప్రతాప్, రమణయ్య, జాకీర్ హుస్సేన్, కస్తూరిబా ప్రిన్సిపాల్ చైతన్య స్రవంతి, వెలుగు ఏటీఎం మహేశ్వరయ్య, ఉపాధి ఏపీఓ నాగసులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కలు బాబోయ్ కుక్కలు

విశాలాంధ్ర - హొళగుంద: హొలాగుందాలో వీధి కుక్కలు అధిక సంఖ్యలో ఉండడంతో ప్రజలు కుక్కలు బాబోయ్ కుక్కలు అంటూ భయపడుతున్నారు. స్థానిక బస్టాండ్, సంతా మార్కెట్, తేరు బజార్, ఈర్లకట్ట, మల్లమ్మ సత్రం వద్ద తోపాటు తదితర కాలనీలో కుక్కలు విచ్చలవిడిగ తిరుగుతున్నాయి. కుక్కలు దాడులు చేస్తే ప్రాణానికి ముప్పు ఉందని పిల్లలు, వృద్ధులపై దాడి చేస్తే ఎవరు దిక్కు అని ప్రజలు వాపోయారు. కుక్కలు గుంపులు గుంపులుగా వీధిలో తిరుగుతున్నాయని దీనివల్ల ఎంతో ఇబ్బందిగా ఉన్నదని కాలనీ మహిళలు తెలిపారు. ఆవార పశువులు మందల కొద్దిగా ఊర్లో తిరుగుతున్నాయని రోడ్లపై ఎక్కువసేపు ఉండడం వల్ల రవాణాకు కష్టంగా ఉన్నదని వాహనాల డ్రైవర్లు తెలిపారు. పశువుల దాడివల్ల ఆలూరులో ఒకరు చనిపోయారని అన్నారు. ఆవారా పశువులను ఊర్లో తిరగకుండా అరికట్టాలని కుక్కల బెడదను నివారించాలని ప్రజలువిజ్ఞప్తి చేశారు.

చిన్న పారిశ్రామలకు సబ్సిడీ విడుదల చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: చిన్న పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీ గత ఐదేళ్ల నుంచి విడుదల చేయలేదని చిన్న తర పారిశ్రామిక వేత్తలు కోరారు. సోమవారం కప్పల నగర్ సోమిశెట్టి తన్విస్ కన్వెన్షన్‌లో చిన్నతరహా పారిశ్రామిక వేత్తలు పి.దస్తగిరి, సుబ్బరాయుడు, మౌలాలి, శివరాం, మారెన్న, గిడ్డయ్య నాయక్, వెంకటేష్, సుదర్శన్, చిన్న, మద్దిలేటి, సుందరం తదితరులు కలిసి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఎం.మౌలాలి, సుబ్బరాయుడు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఐదు ఏడాది నుంచి చిన్న తర పారిశ్రామిక ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సబ్సిడీ వేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చిన్న తరహా పారిశ్రామిక వేతలకు లబ్ధిదారులకు సబ్సిడీ వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్రిమూర్తులు, రమేష్, హుస్సేన్ పాల్గొన్నారు.

పేదలు వేసుకున్న గుడిసెలకు కరెంట్ మీటర్లు ఇవ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగర శివారులో పేదలు వేసుకున్న గుడిసెలకు కరెంటు మీటర్లు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మునెప్ప కోరారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నగరంలోని కేవీఆర్ కాలేజీకి ఎదురుగా ఉన్న కరెంట్ ఆఫీస్ ముందు నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ నగరంలోని కుడా పరిధిలో ఉన్న బి.తాండ్రపాడు గ్రామ పంచాయతీలో దాదాపు రెండేళ్లుగా 600 కుటుంబాలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుని కాపురం ఉంటున్నారని తెలిపారు. వారికి కరెంటు మీటర్లు ఇవ్వాలని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలందరికీ ఇళ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించి ఇస్తామని హామీ ఇచ్చాడన్నారు. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకొని నివాసముంటున్న వారి సమస్యలను పరిష్కరించాలని గత పాలకులకి నేడు పరిపాలిస్తున్న పాలకుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. విద్యుత్ శాఖ అధికారులకు గతంలో అనేక దఫాలు కరెంటు మీటర్లు ఇవ్వాలని వినతి పత్రాలు సమర్పించారు, అయినాప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు మనో హర్ మాణిక్యం ,సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, గిడ్డమ్మ, సురేష్, భద్రకుమార్, వెంకటేష్, అన్వర్ సోమన్న, నల్లన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, దప్పు మాణిక్యం, కాలనీ నాయకులు కుమార్ రాజా, ప్రసాదు, అశోక్, మహేష్, రామాంజనేయులు, ధనలక్ష్మి, రబియా, కాలనీ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

ఆరు సెంట్లు ఉంటే 62 సెంట్లు అని ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేస్తారు..

విశాలాంధ్ర-సి.బెళగల్ : మండలంలోని కొత్తకోట రెవెన్యూ పరిధిలో ఇటీవల జరిగిన భూ రీసర్వేలో సింగవరం సర్పంచ్ రవీంద్రా రెడ్డికి రెవెన్యూ రికార్డుల ప్రకారం 461బీలో ఆరు సెంట్లు భూమి మాత్రమే ఉంది. ఇటీవల కొనసాగిన రీసర్వేలో సర్వేయర్లు ఎలాంటి డాక్యుమెంట్లు తీసుకోకుండా తప్పుగా కొత్తగా సర్వే నెం.461 సృష్టించి రవీంద్రారెడ్డికి 32 సెంట్లు, జ్యోతికి 32 సెంట్లు, కె.మనోహర్ రెడ్డికి 32 సెంట్లుగా ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేశారని సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాజీ జెడ్పీటీసీ ఈర్లదిన్నె వెంకట్రామిరెడ్డి తహసీల్దార్ వెంకటలక్ష్మిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నెం.461, 461ఏ, 461బీలో ఈ మూడు సర్వే నెంబర్ల నమోదుపై వివరాలు అందిస్తూ తమ కుటుంబానికి న్యాయం చేయాలని తహసీల్దారును కోరారు.

యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సుచరిత హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలో కోసిగి సీఐ మంజునాథ్, ఎస్ఐ నిరంజన్ రెడ్డి, వ్యవసాయ అధికారి సుచరిత ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు దుకాణాల్లో ఉన్న యూరియా స్టాక్, అమ్మకాల వివరాల రిజిస్టర్‌లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం యూరియా కొరత ఉన్నందున ఎరువుల దుకాణా దారులు యూరియాను ప్రభుత్వ ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా, వ్యవసాయేతర వ్యక్తులకు అమ్మినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులను ఇతర రాష్ట్రాలకు తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా అమ్మకాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించారు.

పీపీపీ విధానం అములు చేస్తే పోరాటాలకు సిద్ధం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: పీపీపీ విధానం వల్ల ప్రతిభ ఉన్న విద్యార్థులకు నష్టమని, పీపీపీ విధానం అములు చేస్తే పోరాటాలకు సిద్ధమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సోమన్న మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సమావేశంలో వైద్య రంగలో సముల మార్పుకు శ్రీకారం చుట్టిందని, పీపీపీ విధానంతో ప్రతిభ ఉన్న యస్ యస్ టి మైనార్టీ, ఓబీసీ, విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతున్నారన్నారు. ఈ నిర్ణయం తక్షణమే వెన్నకి తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల నుండి వేలాది మంది వైద్యులు వైద్య విద్యనభ్యసించి, భారత దేశంలోను, ప్రపంచ వ్యాప్తంగా వైద్య రంగంలో ప్రతిష్ఠాత్మక స్థానాలను సాధించార న్నారు. ప్రజారోగ్య వ్యవస్థలను ప్రైటీకరించడం ప్రజా వ్యతిరేక నిర్ణయమని, 2025 ప్రారంభంలో, ముఖ్య మంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) మోడల్‌లో అభివృద్ధి చేసి, వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ప్రకటించిందన్నారు. పీపీపీ విధానం ఎట్టి పరిస్థితిలో ఈ రాష్ట్రంలో అడ్డుకుంటా మని, వైద్య విద్యార్థులను కలుపుకొని బలమైనా పోరాటాలకు కొనసాగిసామని ఆయన హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి, సి.అశోక్, నగర ఉపాధ్యక్షులు వరుణ్, నగర నాయకులు సాయి, అంజి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ ఆయాలకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ ఆయాగా పని చేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలలుగా జీతాలు చెల్లించాలని సోమవారం కర్నూలు సునయన ఆడిటోరియంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్యకి ఎస్.మునెప్ప, నగర అధ్యక్షులు బి.వెంకటేష్, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణారెడ్డి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో స్కూలు ఆయాలుగా, స్కావెంజర్లుగా పని చేస్తున్న కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాల పోషణ కొరకు, పిల్లల చదువుల ఫీజుల కొరకు ఇతర ఆర్థిక అవసరాల కొరకు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే పెండింగ్ జీతాలు చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరారు.

చిరుతపులి నుంచి ప్రజలను కాపాడాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని మేకడోన గ్రామంలో చిరుత పులి నుంచి ప్రజలను కాపాడాలని ఏఐవైఎఫ్ నాయకులు ఉసేన్ బాష అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకడబూరులో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మేకడోన గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి చిరుత పులి సంచరిస్తుందని తెలిపారు. దీంతో గ్రామస్తులు వ్యవసాయ పనులు చేసుకోవడానికి పొలాలకు వెళ్లేందుకు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వెళుతున్నారని ఆరోపించారు. గత వారం కిందట పొలాల్లో చిరుత పులి కుక్కను తింటుండగా ప్రజలు చూసి అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు స్పందించి చిరుత పులి నుంచి ప్రజలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా రియాజ్, రఘు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిది అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. ఈ మేరకు నన్నూరు గ్రామానికి చెందిన చాపూరి కుర్వ రామాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు పార్టీ నాయకుల సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.80 వేల చెక్కును పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి బాధితులకు అందించారు. సీఎం సహాయనిది అర్హులు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాణ్యం బీసీ సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు, విశ్వేశ్వర రెడ్డి, సర్కార్ హుస్సేన్, శ్రీపతి బుజ్జప్ప కానాల రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

రహదారులకు మరమ్మతులు చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలోని కర్నూలు - బళ్లారి ప్రధాన రహదారిపైన రోడ్డుకు పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడి, రోడ్డంతా గుంతలమయంగా మారాయని, రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడంలో ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని సీపీఐ నాయకులు శేషుకుమార్, రాజులు విమర్శించారు. సోమవారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి, రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు. అనంతరం రహదారులపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను పూడ్చి వేయాలని, వెంటనే రహదారుల మరమ్మతులను చేపట్టాలని కోరుతూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు అధికారులకు వినతిపత్రం అందించేందుకు ఆర్ అండ్ బీ కార్యాలయానికి వెళ్లగా, అక్కడ అధికారులు లేకపోవడంతో వినతిపత్రం ఖాళీ కుర్చీకి అతికించారు. ఈ సందర్భంగా రాజు, శేషుకుమార్‌లు మాట్లాడుతూ కోడుమూరు పట్టణంలోని కర్నూలు-బళ్లారి రోడ్డు, కోడుమూరు నుంచి ఎమ్మిగనూరు రోడ్డు,రెండు ప్రధాన రహదారులు లోతైన గుంతలమయంగా మారినా అధికారులు పట్టించు కోవడం లేదని విమర్శించారు. వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ వైద్యం కోసం వచ్చే నిండు గర్భిణీ స్త్రీలు సైతం గుంతల రోడ్డులో ప్రయాణించాలంటే ఎన్నో ఇబ్బంద ులకు గురువుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు వెంటనే స్పందించి రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చకుంటే భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఆందో ళనలకు దిగుతామని హెచ్చరించారు. ఎఐఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి, ఆటో యూనియన్ నాయకులు మధు, సలాం, వాసు, గిరి యాదవ్, నరసింహ యాదవ్, ఖాజా, రామగోపాల్, సీపీఐ నాయకులు హనుమంతు, ఈశ్వరయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన శాఖ మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - సి.బెళగల్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పోలకల్ గ్రామంలో మంగళవారం నూతన శాఖను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, జిల్లా కార్యదర్శి నబిరసూల్, నియోజకవర్గ కార్యదర్శి శేషు కుమార్‌లు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా దిన్నె హనుమంతు, ఉపాధ్యక్షులుగా పులిదాసు ప్రభాకర్, మల్లెపోగు రాజన్న, కార్యదర్శిగా మల్లెపోగు యువరాజు, సహాయ కార్యదర్శిలుగా ఈరపోగు రవి, చనుగొండ్ల నాగేంద్ర, కోశాధికారీగా పులికొండలు కాగా స్వామిదాసు, హరిచంద్రుడు, నాగరాజు, లాజర్, దేవదానం, శాంతరాజు, కుమార్, ఏసోబు, లక్ష్మన్న, నడిపన్నలతో పాటు మరో 20 మంది కమిటీ సభ్యులను వారు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శి హనుమంతు, యువరాజులు మాట్లాడుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయ కులు మాపై ఉంచిన భాద్యతల శిరసావహిస్తామని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల కోసం పోరాడుతామని అన్నారు. సీపీఐ నాయకులు రాజు, బీడీల శ్రీనివాసులు, తిమ్మప్పలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో దొంగతనం

విశాలాంధ్ర - ఆస్పరి: మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం-2లో ఆదివారం రాత్రి గుర్తు తెలి యని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. తాళాలు పగలగొట్టి 26 కేజీల బ్యాళ్లు, 7 లీటర్ల మంచి నూనె ప్యాకెట్లను దొంగలించారు. కేంద్రంలోని కోడి గుడ్లను పగలగొట్టినట్లు తెలిసింది. సోమవారం ఈ సంఘటన వెలుగు లోకి రాగా, అంగన్వాడీ టీచర్ నాగేంద్రమ్మ, ఐసీడీఎస్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలో గత కొంతకాలంగా దొంగతనాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. రాత్రి వేళల్లో ఇళ్లు, ఆలయాలు, మోటార్ సైకిళ్లతో పాటు ఇప్పుడు అంగన్వాడి కేంద్రాలు దొంగల లక్ష్యంగా మారాయి. అయితే మరో కోణం కూడా ఉంది. అంగన్వాడి కేంద్రాలలో పని చేస్తున్న టీచర్లుకు కేంద్రాల నిర్వహణ విషయంలో ఒకరికొకరికి మనస్పర్ధలు ఉన్నాయని, వారిలోనే కొందరికి సరిపడక ఇలాంటి ఘటనలు జరిగి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ పోలీసు గస్తీని బలోపేతం చేయాలని, దొంగతనాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అన్నదాత పోరాటానికి కలిసి కట్టుగా రండి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: నేడు పత్తికొండలో జరిగే అన్నదాత పోరాటానికి కలిసి కట్టుగా తరలిరావాలని వైసీపీ నాయకులు జయరాంరెడ్డి, సుభాష్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో అన్నదాత పోరాట పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఉల్లి, టమోటా తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందన్నారు. రైతులకు అండగా వైసీపీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిందని వారు తెలిపారు. నేడు మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సమక్షంలో పత్తికొండ అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్డీఓ ఆఫీస్ దగ్గరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు.

యువత కెరీర్స్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలోని నిరుద్యోగ యువత కర్నూలు కెరీర్స్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. సోమవారం సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్ హాల్‌లో వాణిజ్య అవగాహనా ప్రాంతీయ సదస్సు - సులభతర వాణిజ్య కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహనా సదస్సులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ కర్నూలు కెరీర్స్ పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది సదవకాశమని తెలిపారు. కర్నూలు కెరీర్ వెబ్సైట్ ద్వారా యువతకు, విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఉద్యోగ అవకాశాలు, కెరీర్ గైడెన్స్, శిక్షణా సేవలు మరియు పెట్టుబడి అవకాశాలు, నియామకాల వార్తలు, ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తుల నోటిఫికేషన్లు మరియు మెగా జాబ్ మేళాల సమాచారాన్ని అందించడం జరుగుతుందని, ఈ పోర్టల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవలసిందిగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతకు ఈమెయిల్ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన సమాచారం అందచేయబడుతుందని తెలిపారు.

ఉరి వేసుకొని యువకుడు మృతి

విశాలాంధ్ర - కోడుమూరు: బోయ భాస్కర్(20) అనే యువకుడు ఉరి వేసుకొని దుర్మరణం చెందిన ఘటన కోడుమూరులో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కోడుమూరు పట్టణంలోని బీసీ కాలనీలో నివసిస్తున్న బోయ రాముడు, కమల దంపతుల కుమారుడు భాస్కర్ తండ్రి మృతి అనంతరం గౌండ పనిచేస్తు జీవనం చేయుచున్నాడు. భాస్కర్‌కు ఇంకా వివాహం కాలేదు. ఈ క్రమంలో భాస్కర్ ప్రతిరోజు మద్యం తాగి ఇంటికి వచ్చి తన తల్లిని వేధిస్తూ ఉండేవాడు. భాస్కర్‌ను మద్యం మానేయాలని రోజూ ఆమె దండిస్తూ ఉండేది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం ఏడు గంటలకే మద్యం తీసుకొచ్చి ఇంటి వద్ద తాగుతుండగా, తన తల్లి కమల గట్టిగా దండించింది. అందుకు భాస్కర్ మనస్థాపం చెంది పక్కనున్న గుడిసెలోకి వెళ్లి చీరతో ఉరి వేసుకుని మృతి చెందాడు. తల్లి కమల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోడుమూరు ఎస్సై డి.ఎర్రిస్వామి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తు పనులు

విశాలాంధ్ర - నందవరం: తన సొంత నిధులతో కొట్టాలకు వెళ్లే రోడ్డు మరమ్మత్తు పనులను జనసేన పార్టీ మండల అధ్యక్షులు పెద్ద ఎల్లప్ప చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల పరిధిలోని మజరా గ్రామం కొట్టాల రోడ్డు గుంతలుపడి అధ్వానంగా ఉండడంతో ఇబ్రహీం పురం, యాన, కొట్టాల ప్రజలు పూలచింత గ్రామానికి రాకపోకలు సాగియించాటాని ఈ రోడ్ సులభ తరంగా ఉంటుందన్నారు. ఈ మార్గంలో రైతులు తమ పొలాలకు వెళ్ళటానికి ప్రధానమైనదని, సురక్షిత మంచినీరు పాయింట్‌కు వెళ్ళాలన్నా ఈ దారి గుండానే వెళ్లాలన్నారు. దాదాపు రూ.10వేల వ్యయంతో గ్రావెల్ వేయించడం జరిగిందని తెలిపారు.

రైతులకు అందుబాటులో యూరియా

విశాలాంధ్ర -చిప్పగిరి: అన్నదాతలకు అవసరమయ్యే యూరియా అందుబాటులో ఉంచడం జరిగిందని దేగలహాలు రెవెన్యూ కార్యదర్శి దండు ఆంజనేయులు అన్నారు. సోమవారం గ్రామ రైతులకు యూరియా ఎరువులను పంపిణీ చేశారు. అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని దేగల హాల్ దేగలహాల్ గ్రామ రైతులకు 280 యూరియా ఎరువుల బస్తాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266కు రైతులకు విక్రయించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అపోహలకు గురికాకుండా గ్రామంలోనే యూరియా ఎరువులను రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సచివాలయ ఇంచార్జీ అగ్రికల్చర్ అధికారిణి జ్యోతి పాల్గొన్నారు.

నానో యూరియాతో రైతుకు ఖర్చు ఆదా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: నానో యూరియాతో రైతుల ఖర్చు ఆదా అవుతుందని మండల వ్యవసాయ అధికారి బీవీజీ సుధాకర్ తెలిపారు. సోమవారం అరేకల్ గ్రామ రైతు సేవా కేంద్రంలో నానో యూరియా పట్ల వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ బీవీజీ సుధాకర్ మాట్లాడుతూ నానో యూరియా అనేది సాధారణ యూరియాకు ప్రత్యామ్నాయమన్నారు. నానో యూరియా ద్రవరూపంలో లభిస్తుందని, పంటలపై పిచికారి రూపంలో స్ప్రే చేసుకోవచ్చన్నారు. నానో యూరియా ద్వారా పంటలకు అవసరమైన నత్రజని ఆకుల ద్వారా నేరుగా శోశించబడుతుందన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్, గ్రామ వ్యవసాయ సహాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర - హొళగుంద: ఈబీసీ కాలనీ, సినిమా రోడ్డు లైనులో పాత ఇనుప స్థంబాలు ఉన్నాయని, వర్షం వచ్చిందంటే విద్యుత్ సర్క్యూట్ అవుతుందని ఎస్డీపీఐ నాయకులు తెలిపారు. విద్యుత్ ఏయి ఓబులమ్మకు వారు సోమవారం వినతి పత్రాలు సమర్పించారు. ముందు జాగ్రత్తగ విద్యుత్ స్థంభాలు మార్చి శాశ్వత సిమెంటు స్థంబాలు నిర్మించాలిని డిమాండ్ చేశారు. సినిమా హాల్ వెనకాల ఉన్న కాలనీలో స్థంభం క్రాక్ ఇచ్చి, పగుళ్లు ఇచ్చాయని వెంటనే పాత విద్యుత్ స్తంభాలు తీసివేసి కొత్త విద్య స్తంభాలు పాతాలని కోరారు. ఎస్డీపీఐ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా 7వ వార్డు బ్రాంచ్ ప్రెసిడెంట్ కె.జావిద్ బాష, కార్యదర్శి బి.సైఫుల్లా, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 09, సెప్టెంబర్ 2025

పాండవగల్లు పెద్ద చెరువు సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు కోరారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం గ్రామ ప్రజలు గ్రామం నుండి ప్రారంభమైన ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగి అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 135లో ఉన్న 20 ఎకరాల పెద్ద చెరువు కేసు హైకోర్టులో పెండింగులో ఉంది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంకా నెరవేరలేదు. ఐదు గ్రామాల ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న ఈ సమస్యను అధికారులు ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. ఎంఎల్ఏ పార్థసారథి అసెంబ్లీలో అనేక సమస్యలు ప్రస్తావించినా పెద్ద చెరువు అంశం మాత్రం పక్కనపెట్టారని ఆరోపించారు. ఇకనైనా వెంటనే పరిష్కారం చూపాలి. లేదంటే గ్రామంలోకి అడుగు పెట్టనివ్వమని హెచ్చరిస్తున్నామన్నారు. మండల కార్యదర్శి కె.లింగన్న మాట్లాడుతూ ఎన్నికల ముందు వచ్చిన ఎమ్మెల్యే వారంలో సమస్య పరిష్కరిస్తానన్నారు. కానీ 15 నెలలు గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, రెవెన్యూ అధికారులు కేసు పురోగతిని గ్రామ ప్రజలకు క్రమం తప్పకుండా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో రమేష్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే.రామాంజనేయులు, మండల కమిటీ సభ్యులు పాండురంగ, శాఖ కార్యదర్శులు గోవిందు, అనీఫ్ బాషా, పార్టీ సభ్యులు కృష్ణ, హనుమంత రెడ్డి, కె.నర్సిరెడ్డి, వై.తాయన్న, భీమాంజనేయులు, కె.హనుమంత రెడ్డి, ఎస్.నాగరాజు, రమేష్, కొండయ్యతో పాటు పార్టీ సానుభూతిపరులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ప్రముఖ ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ మణిదీప్, డాక్టర్ నాగమణిల ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 35వ ఉచిత చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల వైద్య శిబిరం ఆదివారం సాయంత్రం ముగిసింది. ఈ శిబిరంలో మొత్తం వంద మందికి శస్త్ర చికిత్సలు, వెయ్యి మందికి ఓపిడిలో ఉచితంగా చూడడం జరిగింది. అవసరమైన రక్త పరీక్షలు, వినికిడి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. రూ.50 లక్షల విలువైన వైద్య సేవలు నిరుపేదలకు అందించారు. మధుమణి చారిటబుల్ సొసైటీ సహకారంతో డాక్టర్ మధుసూ ధన్ రావు తల్లిదండ్రులు చిత్తలూరు వెంకట శెట్టి, పులమ్మల జ్ఞాపకార్థం ఈ శిబిరం ప్రతి ఏటా గత 34 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో మధుమణి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ మణిదీప్,డాక్టర్ రోహిత్, డాక్టర్ సురేఖలతో పాటు దేశంలో వివిధ నగరాలకు చెందిన ప్రముఖ చెవి, ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు చెందిన డాక్టర్ దూబే,డాక్టర్ సంజయ్ అగర్వాల్, డాక్టర్ నంజుండప్ప,డాక్టర్ శ్రీనివాసమూర్తి, డాక్టర్ హర్షద్ హుస్సేన్, డాక్టర్ పలని అప్పన్, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శ్రీపతి నాయుడు పాల్గొని ఉచిత శస్త్ర చికిత్సలు చేశారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన అనస్తీషియా సేవలు డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మాధవి, డాక్టర్ వంశీ అందజేశారు. శిబిరం ముగింపు సందర్భంగా డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ నాగమణి,డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తమ మధు మణి చారిటబుల్ సొసైటీ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం ప్రతిఏటా నిర్వహిస్తామని తెలిపారు.

యూరియా అందుబాటులో ఉంది

విశాలాంధ్ర - సి.బెళగల్: రైతు భరోసా కేంద్రాలలో యూరియ అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అన్ని గ్రామాల వ్యవసాయ, ఉద్యానవన సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యానవన అధికారి మదన్మోహన్ గౌడ్ పాల్గొని గ్రామాల్లో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయా గ్రామాల వ్యవసాయ సిబ్బంది, ఉద్యానవన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నానో యూరియాను ఉపయోగించాలి

విశాలాంధ్ర -హొళగుంద: మండలంలోని రైతులు పంటల దిగుబడి కోసం నానో యూరియాను ఉపయోగించాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోక్‌దళ్ కోరారు. రైతు సేవ కేంద్రంలో సోమవారం ఫార్మర్ అవుట్ రీచ్ప్రోగ్రాంలో భాగంగ నానో యూరియా ఉపయోగాలు, లాభాల గురించి రైతులకు వివరించారు. మండలంలో యూరియా కొరత లేకుండా చూస్తామని రైతులు ఎవరు దిగులు పడవద్దు అన్నారు. న్యూ ఈర లింగేశ్వర ఫర్టిలైజర్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేశామని రైతుల యూరియాను నిల్వ ఉంచకుండా పంట పొలాలకు చల్లుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి వ్యవసాయం గురించి డెమో ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని ఆయా రైతు సేవ కేంద్రాలకు యూరియా బస్తాలను మంజూరు చేస్తామన్నారు. ఏఈఓ విరుపాక్షి, వీఏఏలు రమణ, రాజు నాయక్, నాయక్, ఫర్టిలైజర్ సిబ్బంది బసవ, జెడ్ఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

జీవిత సాఫల్య పురస్కారం.. ఘన సన్మానం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: క్లస్టర్ యూనివర్సిటీ, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలకు చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్. ఎం.ఫామీద బేగం విద్యలో జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ కర్నూల్ సంస్థ సంయుక్తంగా అందించే ఈ అవార్డు ప్రధానం కర్నూలు చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం లో కర్నూలు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రాయపాటి శ్రీనివాస్ రావు, లయన్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ నాగేశ్వరరావు, కెవి సుబ్బారెడ్డి విద్య సంస్థ అధ్యక్షులు కేవీ సుబ్బారెడ్డి, ఏపీ బెటాలియన్ డిఎస్పి మహబూబ్ బాష, నందికొట్కూరు తాడిపాడు మహబూబ్ బాషా తదితర ప్రముఖులు అందజేసి, వారి దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ఆచార్య వెంకట బసవరావు, రిజిస్ట్రార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బీఆర్ ప్రసాద్ రెడ్డి, క్లస్టర్ యూనివర్సిటీ డీన్స్ డాక్టర్ నాగరాజు శెట్టి, డాక్టర్. అక్తర్ భాను అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : మండలంలోని పలు దుకాణాలను ఆకస్మికంగా ఇంచార్జీ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రసాదరావు సోమవారం తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తామన్నారు. ఫర్టిలైజర్ దుకాణల యందు యూరియా, ఇతర ఎరువుల అమ్మకాలు మరియు నిల్వలను పరిశీలించడం జరిగిందన్నారు. యూరియా, ఇతర ఎరువులు రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఈపాస్ ద్వారా విక్రయించాలన్నారు. డీలర్లు రోజు స్టాక్ మరియు ధరల పట్టిక అప్డేట్ చెయ్యాలని, దుకాణా దారులు చట్టానికి లోబడి వ్యాపారం చేసుకోవాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీలలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌జీఎఫ్-19 జట్ల ఎంపికలు

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా ఎస్‌జీఎఫ్-19 ఏళ్ల లోపు క్రీడాకారుల జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు కర్నూలు జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, జిల్లా వృత్తి విద్యా అధికారి డా.సురేష్ బాబు, ఆర్ఐఓ లాలెప్పలు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న ఆర్చరీ, ఘాట్కా, సెపక్‌తక్రా, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియం కర్నూలు, 11న ఫుట్ బాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎమ్మిగనూరు, 12న ఫెన్సింగ్, కురాష్, ఉషూ, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియం కర్నూలు, 13న సైక్లింగ్, కరాటే, మాల్కంబ్, సాఫ్ట్ టెన్నిస్, డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియం కర్నూలు, 15న జూడో, కలియరపట్టు, నెట్ బాల్ డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు, 15న రైఫిల్ షూటింగ్‌ను కర్నూలు నగరంలోని అశోక్ నగర్‌లోఉన్న ఆర్కే అకాడమీలో నిర్వహిస్తున్నట్లు ఇతర వివరములకు జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాఘవేంద్ర 94408 64732ను సంప్రదించాలని కోరారు.

యూరియా కొరత సృష్టిస్తే చర్యలు

విశాలాంధ్ర - రుద్రవరం : వ్యవసాయ రైతులకు యూరియా కొరత సృష్టిస్తే అలాంటి యాజమాన్యంపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి సుమతి సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఎరువుల, పురుగుల మందుల దుకాణ యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని, యూరియ పక్కదారి పట్టకుండా కృత్రిమ కొరత సృష్టిస్తే అలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి షాపు యజమాని తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, తబస్సుమ్,పలువురు దుకాణ యజమానులు పాల్గొన్నారు.

సొసైటీ పరిధిలో రైతులకు న్యాయం చేస్తా



విశాలాంధ్ర - ఆస్పరి : ఆస్పరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ పరిధిలోని రైతులకు న్యాయం చేసేందుకు తన పూర్తి స్థాయి కృషి కొనసాగిస్తానని సీఈఓగా నరసింహుడు అన్నారు. సోమవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో నూతన బాధ్యతలు స్వీకరించిన సీఈఓ నరసింహుడును టీడీపీ యూత్ నాయకులు సతీష్ కుమార్, మేకల రంగనాథ్, మారేష్, మహేష్‌లు శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీఈఓ నరసింహుడు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే తమ సొసైటీ లక్ష్యమన్నారు. రైతులకు సకాలంలో రుణ సౌకర్యాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మరియు సాంకేతిక సహాయం అందించేందుకు ప్రాధాన్యత ఇస్తామని, సొసైటీ కార్యకలాపాల్లో పారదర్శకత, నీతి, నిజాయితీని నిర్వహిస్తూ, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల సమస్యలను తీర్చడానికి మరియు వారి సంక్షేమం కోసం సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని టీడీపీ నాయకులకు సీఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో సొసైటీ సిబ్బంది ఉషారాణి, లక్ష్మన్న, హనుమంతు రెడ్డి, లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

అక్షర శ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: విద్యార్థుల చేత ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న అక్షర శ్రీ జూనియర్ కళాశాల యాజమాన్యంపై విచారణ చేపట్టి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో మౌర్య భారద్వాజ్కు ఆర్పిఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘాలు నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలు,ఎన్ఎస్యుఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరానికి స్కూల్ ఫీజు, బుక్స్ ఫీజు అంటూ రూ.30వేలు వసూలు చేస్తున్నారన్నారు. డీఈవో, డిప్యూటీ డీఈఓ తక్షణమే విచారణ చేపట్టి దోపడికి పాల్పడుతున్న కళాశాలపై చర్యలు చేపట్టాలన్నారు. అధిక ఫీజులో దోపిడీని అరికట్టి పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అందుబాటులో ఫీజు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రతిబ్, రఘు,రవి, వేణు, వంశిలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్లోకాలు, కవితా గానంలో ప్రతిభ చూపిన విద్యార్థులు

విశాలాంధ్ర బ్యూరో-నంద్యాల: కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ, లయన్స్ క్లబ్‌ల సంయుక్త నిర్వహణలో ఈ నెల ఒకటో తేదీ నుండి పాఠశాలల విద్యార్థులకు నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా సోమవారం నిర్వహించిన సంస్కృత శ్లోకాలు, కవితా గానం పోటీలలో విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. రెండు అంశాలలో దాదాపు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ ఆధునిక తెలుగు కవుల కవితలను భావ యుక్తంగా గానం చేశారు. కఠినమైన సంస్కృత శ్లోకాలను అలవోకగా, రాగ యుక్తం గా ఆలాపించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, నిర్వాహకులు వెంకటే శ్వర్లు, ఇస్మాయిల్ పోటీలను పర్యవేక్షించగా, వివిధ పోటీలకు ప్రసాద్, గోపాల కృష్ణ, కమలాకర్, నీలకంఠమాచారిలు నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించాలి

విశాలాంధ్ర - పత్తికొండ: ఉల్లి పంటకు మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని హోసూర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది రైతులు ఉల్లి పంటను విస్తారంగా సాగు చేశారని, పంట చేతికి వచ్చాక గిట్టుబాటు ధర లేకపోవడంతో ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి క్వింటానికి రూ.3 వేల చొప్పున మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. హోసూర్‌లో హంద్రీనీవా తూము ఏర్పాటు చేసి, 10 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక: రైతు సంఘం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుగా మధు, ఉపాధ్యక్షులుగా నరసింహారెడ్డి, కార్యదర్శిగా రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా మస్తాన్‌తో పాటు తొమ్మిది మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రైతన్నకి యూరియా అందించి ఉల్లి, టమోటా పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మండలంలో ఎరువుల కొనులుగోలులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టి, ఎరువులను సక్రమంగా సరఫరా చేపట్టాలని సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి, పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులుకి సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ యూరియా లేదు, నానో యూరియా, నానో డీఏపీ తీసుకెళ్లమని చెబుతుండటంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏపీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ ,సిపిఐ నాయకులు సురేష్,రంగ తదితరులు ఉన్నారు.

ఆధునాత ఫిజియోథెరపీ విభాగం ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: కిమ్స్ హాస్పిటల్ హరితం బ్లాక్‌లో ఇది వరకే ఉన్న విభాగాన్ని ఆధునాతన పరికరాలు, సేవలతో ఉన్నతీకరించిన ఫిజియో థెరపీ విభాగం ప్రారంభమైనది. అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ విభాగాన్ని హాస్పిటల్ ఎండీ డా.సుధాకర్, సీఓఓ డా.సునీల్ సేపూరి, డా.కిరణ్ కుమార్, డా.రాజేష్, ఆస్పత్రి కన్సల్టెంట్‌లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.సుధాకర్ మాట్లాడుతూ పచ్చని చెట్ల మధ్య స్వచ్ఛమైన ఆక్సిజన్ వచ్చే ప్రాంతంలో ఈ ఫిజియోథెరపి, రీహాబిలిటేషన్ విభాగం ఉండడం వల్ల రోగులు త్వరగా కోలుకుంటారని అన్నారు. ఆధునిక సాంకేతికతను కూడా వినియోగించి రోగులకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం సీఓఓ డా.సునీల్ సేపూరి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా ఈ ఫిజయోథెరపీ విభాగాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేవలం ఫిజియోథెరపీ సేవలో కాకుండా చైల్డ్ డెవలప్ మెంట్ యూనిట్ లో చిన్న పిల్లలకు మాటలు రాకపోవడం, చెవుడు, మూగ వంటి సమస్యలు ఉన్న చిన్నారులకు ఆధునికమైన సేవలు ఇక్కడ అందుతున్నాయని అన్నారు. అంతర్జాతీయ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 నుండి 15వ తేదీ వరకు ఉచితంగా ఫిజియోథెరపీ ఓపీ, ఫిజయోథెరపీ సేవలపై 50 శాతం రాయితీ, 16 నుండి 30వ తేదీ వరకు ఓపీపై 20శాతం, ఫిజియోథెరపీ సేవలపై 10 శాతం రాయితీ ఇస్తున్నామని కన్సల్టెంట్ ఫిజియో థెరపిస్ట్ డా.అర్షద్ తెలిపారు.

భర్త హత్య కేసులో భార్య, ఆమె ప్రియుడు అరెస్ట్

విశాలాంధ్ర - ఆస్పరి: భర్తను హత్య చేసిన కేసులో గొల్ల గంగావతి, ఆమె ప్రియుడు చెన్న బసవ, ఎ. చెన్నప్ప లను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఆస్పరి మండలం తొగలగల్లు గ్రామానికి చెందిన గొల్ల అహోబిలం ఆయన భార్య గొల్ల గంగావతి 9 నెలలు క్రితం కర్ణాటకలోని యాదగిరి జిల్లా, వడిగేరి తాలూకా, రత్నగిరి గ్రామానికి కూలి పనుల కోసం వెళ్లినప్పుడు చెన్న బసవతో పరిచయం ఏర్పడింది. వారి పరిచయం ప్రేమగా మారి, కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. గంగావతి భర్త అహోబిలం అడ్డుగా ఉన్నాడని, అతన్ని హత్య చేయాలని భార్య కుట్ర పన్నింది. ఈ నెల 2న గంగావతి, చెన్న బసవకు ఫోన్ చేసి, తన భర్త ఈ నెల 3న మా పుట్టినిల్లు అయినా కల్లవల్రి గ్రామానికి మహాలయ పూర్ణమి పండుగకు వస్తాడని, సాయంత్రం తొగలగల్లుకు పంపిస్తానని సమాచారం ఇచ్చింది. దీంతో చెన్న బసవ, తన హీరాండా షైన్ మోటార్ సైకిల్‌పై బెంగళూరు నుంచి వచ్చి, ధోడగొండ, తొగలగల్లు రోడ్డులోని గార్బేజ్ డంపింగ్ యార్డ్ వద్ద అహోబిలంను పిడిబాకుతో హత్య చేశాడు. హత్య అనంతరం గంగావతికి సమాచారం ఇచ్చాడన్నారు. అనంతరం ఇద్దరూ బెంగళూరుకు పారిపోయేందుకు యటకల్లు-కలపరి క్రాస్ రోడ్డు వద్ద ఉండగా, సీఐ గంగాధర్ పోలీసు సిబ్బందితో వెళ్లి వారిని అరెస్ట్ చేశారు. హత్యలో ఉపయోగించిన పిడిబాకు, మోటార్ సైకిల్, ఒప్పో స్మార్ట్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిని న్యాయస్థానంలో హాజరు పరుస్తామని సీఐ గంగాధర్ తెలిపారు.

హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని ఒకటో పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాధాకృష్ణ థియేటర్ సమీపంలో మద్దియాన్‌కి మసీద్ వద్ద ఈ నెల ఒకటో తేదిన షేక్ ఇజహర్ అహ్మద్ హత్యకేసులో నిందితులు ఇమ్రాన్ సలీం, షేక్ జాహీన్ అహ్మద్, ఇర్ఫాజ్‌లను అరెస్టు చేశామని, మరో ఇరువురు నిందితులు పరార్‌లో ఉన్నట్లు డీఎస్పీ బాబూ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో పాత్రికేయులతో మాట్లాడుతూ పాత గొడవలు, మనస్పర్థలు కారణంగా మజీదులో ప్రార్థన ముగించుకొని తండ్రితో పాటు వస్తున్న షేక్ ఇజహర్ అహ్మద్ పై దాడిచేసి కత్తులతో పొడిచి గాయపరచారని తెలిపారు. క్షతగాత్రున్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు మృతి చెందాడని తెలిపారు. షేక్ ఇజహర్ అహ్మద్ తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూల్ 1 టౌన్ పోలీస్ వారు కేసు నమోదు చేశారు. కర్నూలు డీ ఎస్పీ జె.బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో సీఐ పార్థసారథి, సిబ్బందిని బృందాలుగా నియమించి ముద్దాయిల కోసం గాలింపు చర్యలను చేపట్టారు. రాబడిన సమాచారం మేరకు సోమవారం జొహరాపురం పక్కి మసీద్ వద్దపై తెలిపిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన3 కత్తులను, ద్విచక్ర వాహనాలను స్వాధీనము చేసుకున్నా మన్నారు. కేసును త్వరితగతిన ఛేదించినందుకు కర్నూలు డీఎస్పీ జె.బాబు ప్రసాద్‌ని, పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఒకటవ పట్టణ సీఐ పార్థసారిథి, పీసీఆర్ సీఐ శివశంకర్, కర్నూలు ఒకటో ఎస్సై తిమ్మారెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

అన్నదాత పోరును జయప్రదం చేయండి : వైసీపి

విశాలాంధ్ర - నందవరం: ఆదోని ఆర్డీఓ కార్యాలయాల ముందు నేడు చేపట్టే అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షులు జె.శివా రెడ్డి గౌడ్, జెడ్పీటీసీ నిఖిల్ చక్రవర్తి, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి,రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కేఆర్ లక్ష్మి కాంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి అన్నారు. సోమవారం వారు నందవరం బస్టాండ్ దగ్గర పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ కూటమి సర్కారు వచ్చాక పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకోటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజల నుండి 34 అర్జీలు రావడంతో, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

గ్రేటర్ రాయలసీమలో ఈడిగలుగానే గుర్తించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : గ్రేటర్ రాయలసీమ పరిధిలో ఉన్న ఈడిగ(గౌడ్)లను ఈడిగలుగానే గుర్తించి కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఈడిగ (గౌడ్) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కర్నూలు జిల్లా ఈడిగ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాని మహేష్ గౌడు ,జనరల్ సెక్రెటరీ సురేష్ గౌడ్, గేవా అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, నారాయణ స్వామి గౌడు ,నరేష్ గౌడ్ కర్నూలు జిల్లాగౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆన్‌లైన్‌లో గౌడ్ (ఈడిగ) కులస్తులుగా గౌడ, గముళ్ళగా చూపడం జరిగింద న్నారు. అలా చేయడం వలన రాయసీమలో ఉన్న ఈడిగ కులస్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుంద న్నారు. రాష్ట్రంలో 10 లక్షల నుండి 12 లక్షమంది ఉన్నా గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో కూడా ఎటువంటి పదవులు రాకుండా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాయలసీమలో మూడు, నాలుగుశాతం ఉన్న ఉన్న కులస్తులకు అనేక పదవులు వస్తున్నా ఆంధ్రప్రదేశ్‌లో 15శాతం ఉన్న గీతకులస్తులకు ఎలాంటి పదవులు పొందకపోగా వివక్షతకు గురైతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రేటర్ రాయలసీమలో ఈడిగ (గౌడ్)లు గానే గుర్తించాలని కోరారు.

12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : రాష్ట్రంలో ఉన్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సంబంధించి 12వ పిఆర్సి కమిషన్‌ను వెంటనే నియమించి, నిత్యావసర ధరల పెరుగుదలకు అనుగుణంగా 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, సీపీఎస్, జీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్ కరువు భత్యాలను బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సలాం ఖాన్ ఎస్టీయూ భవనం నందు ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు బి.సుంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్లకు సంబంధించిన 12వ పీఆర్సీని జూలై 1, 2023 నుండి అమలు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వము, ప్రస్తుత ప్రభుత్వములు నిర్లక్ష్య ధోరణితో ముందుకు వెళుతున్నాయన్నారు. నిత్యవసర ధరల పెరుగుదలకు అనుగుణంగా 30శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న 4 కరువు భత్యాలను మంజూరు చేయాలని, 11వ పీఆర్సీ బకాయిలను మంజూరు చేయాలని, ఉద్యోగులు ఉపాధ్యాయులు పదవి విరమణలు పొందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మెమో 57 ప్రకారం 2004 కన్నా ముందు నోటిఫికేషన్ విడుదలై పరిపాలన కారణాల వలన 2004 తర్వాత నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్ గా పదోన్నతులు కల్పించాలని, పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పదవి విరమణ సౌలభ్యాలు అన్నిటినీ మంజూరు చేయాలని, 1998, 2008 ఎంటీఎస్ ఉపాధ్యాయులకు 12 నెలల పూర్తి జీతం చెల్లించాలని, దశలవారీగా వారిని రెగ్యులర్ చేసి పదవి విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, సరెండర్ లీవులు మంజూరు చేయాలని, బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులకు మినహాయింపు నివ్వాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జడ్పిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని, కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులకు ఎంటీఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణ స్వామి, ఉల్తప్ప, మధుసూదన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రోడ్లు బాగుపడ్డాయి

విశాలాంధ్ర - హొళగుంద: కూటమి ప్రభుత్వంలో మండలంలోని మార్లమడకి, పొన్నూరు, హొళగుంద నుండి చిన్న హ్యాట, ఆలూరు రోడ్డు బాగు పడ్డాయని మాజీ టిడిపి మండల కన్వీనర్ పి.వీరన్న గౌడ అన్నారు. హొళగుంద నుండి చిన్న హ్యాటవరకు మూడు కోట్ల రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన రోడ్డును టీడీపీ నాయకులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాజీ మండల టీడీపీ కన్వీనర్ పి.వీరన్న గౌడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కచ్చితంగా అమలు చేసిందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పంపాపతి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో కనీసం రోడ్డు గుంతలు పూడ్చలేని దుస్థితిలో ఉండిపోయిందని, కూటిమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గుంతలులేని రోడ్లుగా చేశామన్నారు. ప్రతి పల్లెలో ఐదు కోట్ల రూపాయలతో పల్లె పండుగ సిసి రోడ్డు నిర్మించామన్నారు. టీడీపీ నాయకులు డిఎస్ బాష, అబ్దుల్ సుభాన్, ఎం.మోయిన్, కుద్లూరు ఈరప్ప, జంగాల రామాంజిని, దిద్ది తిక్క స్వామి, కే జాకీర్, హుస్సేన్ పీరా, అబ్దుల్ రెహమాన్, జనసేన నాయకుడు వరాల వీరేష్ ,తదితరులు పాల్గొన్నారు